శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# అంధమైన నగరంగా తీర్చిదిద్దుతా



**నెల్లూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరును ఆంధ్రరాష్ట్రంలోనే ఓ మంచి మోడల్ సిటీగా ప్రజల అభీష్టం మేరకు తీర్చిదిద్దేందుకు వ్యూహాత్మకంగా అందరి సమన్వయంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం సిటీ నియోజకవర్గ పరిధిలోని డివిజన్ అధ్యక్షులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి నారాయణ డివిజన్ అధ్యక్షులకు సూచనలు చేశారు. అందరి సమన్వయంతో ప్రజల అభిష్టం మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఆయా డివిజన్ల పరిధిలో సమస్యలు ఎక్కడ ఉన్న తమ దృష్టికి తీసుకునిరావాలని, అదే విధంగా ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి తెలియజేశారు. ప్రధానంగా డివిజన్లలో పారిశుధ్య పనులు, స్థానిక సమస్యలు, తదితర అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. నెల్లూరును స్మార్ట్‌సిటీగా మార్చుకునేందుకు అందరి సమన్వయం అవసరమన్నారు.

## సందడిగా మారిన చంద్రశేఖర్ రెడ్డి నివాసం



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు సిటి ఇన్చార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని పలువురు డివిజన్ నాయ కులు శుభాకాంక్షలు తెలిపేందు కు ఆయన నివాసానికి చేరుకొని సందడి వాతావరణం నెలకొంది. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మె ల్సీగా వాటికి అన్ని విధాలుగా అండగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు నగర ఇంచార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత నగరంలోని పలువురు నాయకులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుంటున్నారు. ఆదివారం 51 డివిజన్ కార్పొరేషన్ గంజి జయలక్ష్మి 49వ డివిజన్ నాయకులు ప్రభాకర్ కొండల రావు, అక్బర్, అన్వర్, అజీజ్, నగర నియోజకవర్గం సంబంధించి పలువురు వైసిపి నాయకులు ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నగర నియోజకవర్గంలో అన్ని విధాల ప్రజల పక్షాన కలిసి పోరాడుదాం అని తెలిపారు.

## పూరిల్లు దగ్ధం 4 లక్షలు ఆస్తినష్టం



**కోవూరు (నెల్లూరు) అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాళెం గ్రామంలో ఆదివారం సాయింత్రం గ్యాస్ లీకై ఓపూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైన సంఘటన చోటు చేసుకుంది. ఈగ్రామానికి కుండాబత్తిన లక్ష్మమ్మ తన ముగ్గురు కుమార్తెలతో ఆపూరింట్లో నివాసం ఉంటుంది. ఆదివారం సాయింత్రం స్టౌవు వెలిగించే సమయంలో గ్యాస్ లీక్ కావడంతో మంటలు చలరేగాయి. ఆమె ముగ్గురు కుమార్తెలతో బయటపడింది. ఈ సంఘటనలో బీరువాలో ఉన్న 7 సవర్లు బంగారు నగలు, 40 వేలు నగదు, ఇతర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం తెలుసుకున్నఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకొని చుట్టుపక్కల మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ప్రమాదాల నివారణఖు అడ్డుకట్ట



**మర్రిపాడు, అక్టోబర్6ప్రభాతవార్త:** ప్రమాదాల నివారణకు మర్రిపాడు పోలీసు శాఖ గట్టి చర్యలు తీసుకుంటుందని ఎస్ఐ శ్రీనివాసరావ్ తెలిపారు. వాహనాల వేగ నియంత్రణ తగ్గించి ప్రమాదాలు జరగకుండా ప్రధాన కూడళ్ళలో రేడియం డ్రమ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తన సొంత నిధులు వెచ్చించి రేడియం డ్రమ్స్ ఏర్పాటు చేశామన్నారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కండలేరులో చేపల వేటకు వెళ్లి మత్స్యకారుని గల్లంతు

**రాపూరు (నెల్లూరు) అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కండలేరు జలాశయంలో చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు గల్లంతైన సంఘటన ఆదివారం రాపూరు మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలో జరిగింది. ఓబులాయపల్లి గ్రామానికి చెందిన పంతగిరి చెంచయ్య(27)అనే గిరుజనుడుగ్రామానికి సమీపంలోని కండలేరు జలాశయంలో చేపలను వేటాడేందుకు తెప్పపై వెళ్ళాడు. తిరిగి ఒడ్డుకు వచ్చేక్రమంలో తెప్ప ఒక్క సారిగా తిరగబడి పడిపోవడంతో తెప్పలో వున్న చెంచయ్య నీటిలో పడిపోయారు. దీంతో దూరం నుండి గమనించిన సహచరులు ఒక్క సారిగా అక్కడికి చేరుకోని జలాశయంలో చెంచయ్య కోసం గాలిస్తున్నారు. చీకటి పడిపోవడంతో చెంచయ్య జాడ తెలియ రాలేదు. గల్లంతైన చెంచయ్యకు బార్య, ఇద్దరు పిల్లలు వున్నట్లు స్ధానికులు తెలిపారు.

# ప్రమాదపు అంచున మలిదేవి బ్రిడ్జి





**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 6, ప్రభాతవార్త** మండలం యల్లాయపాలెం మలిదేవి బ్రిడ్జి ప్రమాదకరంగా మారి శిథిలావస్థకు చేరుకుంది. వాహనదారులు, ప్రయాణికులు నిత్యం వందల సంఖ్యలో నెల్లూరు పట్టనముకు ప్రయాణిస్తుంటారు. రాత్రి వేళలో బ్రిడ్జిపై అజాగ్రత్తగా ఉంటే అంతే సంగతులు ఎంతో మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు చదువుల కోసం జీవన ఉపాధి కోసం తరచుగా వెళ్తుంటారు. 1992లో పెన్నారు డెల్టా ఆధునికరణ పథకం ద్వారా మలిదేవి బ్రిడ్జి నిర్మించడం జరిగింది. అయితే కొన్ని సంవత్సరాల నుండి బ్రిడ్జి పై అంచున ఏర్పాటు చేసిన గోడలు విరిగిపోయి వాహనదారులకు ప్రమాదపు పిలుపులుగా మారింది. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న మలిదేవి బ్రిడ్జిని మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## మధు కైటభవధ అలంకారంలో కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 6 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మధుకైటభవద అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

# రాజరాజేశ్వరి అమ్మవారిగా కన్యకాపరమేశ్వరి



**నెల్లూరు, అకో ్టబరు6 ప్రభాతవార్త-విద్య** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నగరంలోని స్ధానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ ్మవారికి ఆదివారం రాజరాజేశ్వరి అమ్మవారి అలంకరణ గావించారు. అలాగే మూలవర్లకు లక్షగాజులతో ప్రత్యేక అలంకారాలు చేపట్టారు. ఉభయకర్తలుగా కోట సూర్యనారయాణ ఆయన ధర్మపత్ని లక్ష్మీ ్రకుమారి, నిఖిల్ కుమార్, కామాక్షి రోజా వైష్టవిలు వ్యవహరించి అమ్మవారికి ప్రత్యేకపూజలు గావించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ద ప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం ప్రీ రామనాధ సంగీత విద్యాలయం విద్యార్దులచే సంగీత విభావరిని ప్రదర్శించగా చూపరులను విషేషంగా ఆకట్టు కుంది. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి చైర్మన్ కోట గురుబ్రహ ్మం, గౌరవాధ్యక్షులు కొండా ప్రవీన్ శంకర్, ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నాయకులు శేగు షణ్ముకరావులు మాట్లాడుతు భక్తులకు ఎటువంటి అసౌకార్యలు జరుగకుండా అన్నీ ఏర్పాట్లుచేశామన్నారు. ఉత్స వాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి గాయత్రీ అలంకారం చేయటం జరుగుతుందని భక్తులు అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాదికారి జనార్దన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, సమాయ కార్యదర్శి మేముల ప్రసాద్, గౌరవ సలహాదారులు ఎంపి ఆంజనేయులు, ఉత్స వ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓడ్డే ఓబన్న వర్దంతి కార్యక్రమం




**నెల్లూరు, అక్టోబరు6 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రవడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్ధానికి ఆత్మకూరుబస్టాండ్ సెంటర్‌లోని సిఐటియూ కార్యాలయంలో ఓడ్డే ఓబన్న178వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పల్గొని ఓడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1807 జనవరి 11న మారుమూల పల్లెటూరులో పుట్టి ,తనకున్న మక్కువతో అన్నీ ఆత్యరక్షణ విద్యలు నేర్చుకున్నారన్నారు. బ్రిటీషుదొరల పాలకు వ్యతిరేకంగా గాందీ ,నెహ్రూల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు సాగించారన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ చేస్తున్న అరాచకాలను ఎదిరించి రేనాటి ప్రాంతంలో నిప్పురవ్వలా ఉద్యమాలను సాగించిన ఘనత ఓడ్డే ఓబన్నదని కోనియాడారు. ఇంతటి చరిత్ర కలిగిన ఒడ్డెర కులస్దులను ప్రభుత్వ ఆర్దికంగా అభివృద్దిపరచాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓసిసిఐ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి రమణయ్య, నాయకులు బెల్లంకోండ బాల వెంకటేశ్వర్లు, నాగార్జున , మస్తానయ్య, గుంజి కాసిం, లక్ష్మీ ,రజిని తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల షాపులు వారికే కేటాయించాలి



**నెల్లూరు, అక్టోబరు6 ప్రభాతవార్త-విద్య** గీత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్యం షాపుల్లో 10శాతం గీత కార్మికులకు కేటాయించటం జరిగిందని, గీత కార్మికులకు కేటాఇంచిన షాపులు వారికే ఇవ్వాలని ఎట్టి పరిస్దితుల్లో బినామీలను ఉపేక్షించబోమని గౌడఐక్య వేదిక సీనియర్ నాయకులు బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని గౌడ ఐక్యవేదిక కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో గీత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు మంచి అవకాశం కల్పించారాన్నరు. దీనిని గీత కార్మికులు వినియోగించుకోవాని కోరారు. గౌడ్‌సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్‌గౌడ్ మాట్లాడుతు తమకు కేటాయించిన షాపుల విషయాల్లో ఇతర కులస్తులు జోక్యం చేసుకోకూడదనాన్నరు. నగరంలోని బొల్లినేనిహాస్పిటల్ వద్ద తమ సంఘకార్యాలయం ఏర్పాటుచేశామని, మరిన్ని వివరాలకు తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు కేఎన్ ఆర్‌గ్రూఫ్ అధినేత కుడుముల నాగేశ్వరరావుగౌడ్, దద్దోలు చంద్రపాణి, వెంపులూరు భాస్కర్‌గౌడ్, పంతంగి సుబ్బారావు, మోర్ల శీనయ్య, దాసరి వెంకేటశ్వర్లు, శ్రీహరి, శంకరయ్య, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కమ్యూనిటీ హాల్‌కి కృషి




**నెల్లూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమిరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌లు హామీ ఇచ్చారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ బధిరుల దినోత్సవం కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల మనో సంకల్పం చాలా గొప్పదని, వారి కోసం ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కూడా సహకారమందిస్తారని, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో మాట్లాడి స్థల కేటాయింపుకు సహకరిస్తామని తెలిపారు. శారీరకంగా అంతా సక్రమంగా ఉన్న వారు కూడా పెడదోవ పడుతున్న పరిస్థితుల్లో బదిరులు కష్టపడి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటుండటం అభినందనీయమని కొనియాడారు. సైన్ లాంగ్వేజ్ చాలా గొప్ప విషయమని ప్రపంచంలో సుమారు 10 కోట్ల మంది బదిరులు సైన్ లాంగ్వేజ్‌ను వినియోగిస్తున్నారని వెల్లడించారు. చాలా భాషలకు లిపి లేదు.. కానీ సైన్ లాంగ్వేజ్‌కు లిపి ఉంది. గ్రామర్ ఉందన్నారు. బదిరులకు సమాజంలో కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా సైన్ లాంగ్వేజ్ దోహదం చేస్తోంది. దివ్యాంగుల సంక్షేమంపై తెలుగుదేశం పార్టీకూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ రూ.3వేలు నుంచి రూ.6వేలకు పెంచిందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో సైన్ లాంగ్వేజ్ తెలిసిన వారిని అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామని వివరించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ సైన్ లాంగ్వేజ్ తెలిసిన వారిని అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు నాయుడిని కోరుతున్నారు. దివ్యాంగులకు ఏ అవసరం వచ్చినా తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు ఎప్పుడూ తెరిచి ఉంటాయన్నారు. ఎప్పుడు ఏ కార్యక్రమానికి అవసరమైనా కార్యాలయం భవనాన్ని వినియోగించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం పెంచలనాయుడు, హజరత్ నాయుడు, బాబు చౌదరి, జాఫర్ షరీఫ్, బాలకృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీ లైసెన్సుదారులకు ఉపయోగకరం

## ఈ నెల 9వ తేది వరకే దరఖాస్తుల స్వీకరణ





**కోవూరు, అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరులోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆదివారం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి. శ్రీనివాసరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్సైజ్ సీఐ కిషోర్‌తో పలు విషయాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మద్యం షాపుల లైసెన్సులకు గానూ ఒక వ్యక్తి ఒక దరఖాస్తు మాత్రమే చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకునే అవకాశం ఈ నూతన మద్యం పాలసీ కల్పించిందన్నారు. ముఖ్యంగా గతంలో లైసెన్సుదారుని మార్జిన్ మనీ 10 శాతం ఉండేదని, ప్రస్తుతం దానిని 20 శాతంకు పెంచడం జరిగిందన్నారు. ఈ నెల 9వ తేది సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే షాపులకు ఆన్‌లైన్‌లో గానీ, ఆఫ్‌లైన్‌లో గానీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. మొత్తం వచ్చిన దరఖాస్తును పరిశీలించిన తర్వాత అక్టోబర్ 11వ తేది ఉదయం 8 గంటలకు నెల్లూరులోని కస్తూర్బా కళా క్షేత్రంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లైసెన్సుదారుల సమక్షంలోనే పారదర్శకంగా ఈ లాటరీ డిప్ తీయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు సమయంలో ప్రతి దరఖాస్తుదారుడు 2 లక్షల రూపాయలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. మొత్తం కోవూరు సర్కిల్ పరిధిలో 21 షాపులు ఉన్నాయని, కోవూరు మండలంలో ఉన్న 6 షాపులకు 85 లక్షలు, అల్లూరులో 6 షాపులు, విడవలూరులో 4 షాపులు, కొడవలూరులో 5 షాపులకు మాత్రం 55 లక్షలు సంవత్సరానికి చెల్లించడం జరుగుతుందన్నారు. గతంలో షాపుకు సంబంధించిన కిస్తీ 3 వాయిదాలుగా లైసెన్సు దారుడు చెల్లించాల్సి ఉండేదని, ప్రస్తుతం నూతన మద్యం పాలసీ ప్రకారం 6 దఫాలుగా చెల్లించే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ పాలసీ ప్రకారం మొత్తం అన్ని పారదర్శకంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీని కోసం కోవూరు సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కౌంటర్ కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 9వ తేది లోగా ఆన్‌లైన్‌లో గానీ, ఆఫ్‌లైన్‌లో గానీ దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కిషోర్, ఎస్సై మోహన్‌రావు, సిబ్బంది ఉన్నారు.

# అధికారులు ఇంకా వైసిపి మత్తులోనే కొనసాగుతున్నారు

## పనితీరు మార్చుకోకపోతే ఇబ్బందులకు గురవుతారు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి ధ్వజం



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** పాలన మారినా అధికారులు ఇంకా వైసిపి మత్తులోనే కొనసాగుతున్నారని, ఇప్పటికైనా పనితీరు మార్చుకోకపోతే తీవ్ర ఇబ్బందులకు గురవుతారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,కావలి టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణంలోని టిడిపి మాలేపాటి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రొటోకాల్ పాటించడం లేదని మాలేపాటి దుయ్యబట్టారు. అధికారులు వైసిపి నాయకులకు తొత్తులుగా వుండటం ఇప్పటికైనా మానుకోవాలని హెచ్చరికలు చేశారు. దగదర్తి ఎంపిడివో నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. వారు అధికారులా లేక పార్టీ నాయకులా సమాధానం చెప్పాలని మండిపడ్డారు. ఇంకా ప్రభుత్వ కార్యాలయాలలో వైసిపికి చెందిన జగన్‌రెడ్డి ఫోటోలు కొనసాగిస్తున్నారంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు.

**వైసిపి నేతల్లారా మీరు మీ పార్టీలోనే వుంటే మంచిది...**వైసిపి నేతలు సిగ్గు శరం, మానవత్వం లేకుండా టిడిపి, బిజెపి, జనసేన పార్టీల్లోకి జంప్ చేసేందుకు సిద్దంగా వున్నారని ఇది మంచి పద్దతి కాదని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎంతోమంది వైసిపి నేతల వేధింపులకు గురయ్యారన్నారు. ఎంతోమందిపై కేసులు పెట్టి హింసించారన్నారు. అలాంటి నాయకులు మళ్లీ మా చంద్రబాబు పార్టీలోకి జొరబడి ఇప్పుడు ఇక్కడ కూడా పెత్తనం సాగించాలంటే ఎలా కుదురుతుందని ఆయన ప్రశ్నించారు. టిడిపి, వైసిపి నేతలు కలిసి తిరుగుతుంటే ప్రజలు చీకొట్టరా...వైసిపి నేతల్లారా మీకు సిగ్గు లేదా అంటూ మాలేపాటి శాపనార్దాలు పెట్టారు. వైసిపి నేతలు మీ పార్టీలోనే వుంటూ పోరాటం చేయాలన్నారు. అంతేతప్ప టిడిపి పార్టీలోకి వచ్చి ఈ పార్టీని కూడా ఇబ్బందులకు గురి చేయవద్దని హెచ్చరించారు. తాము అనాధిగా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నామన్నారు. వైసిపి పాలనలో మాకు రకరకాలుగా ఎర వేసినా తాము పార్టీ మారలేదని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని వున్నామన్నారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతున్నామన్నారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ల బాటలో తమ ప్రయాణం సాగుతుందన్నారు. తుదిశ్వాస వున్నంత వరకు తెలుగుదేశం పార్టీలోనే మాలేపాటి కుటుంబం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కావలి నియోజకవర్గంలో నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఆదేశాలతోనే అందరం పయనిస్తామన్నారు. ఇక్కడ గ్రూపులు లేవన్నారు. నేను, ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిలు ఇద్దరం కలిసి పనిచేస్తామన్నారు. మా ఇద్దరి మధ్య ఎటువంటి పొరపొచ్చాలు లేవన్నారు. కావలి నియోజకవర్గంలో టిడిపి ఒకటే పార్టీ అన్నారు. వర్గాలు, గ్రూపులు లేవన్నారు.

**టిడిపి పల్లె పండుగను విజయవంతం చేద్దాం...** తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు పల్లె పండుగను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రలు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం అదోగతి పాలుజేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రణాళిక రూపొందించారన్నారు. ప్రతి గ్రామంలో ఈ పల్లె పండుగ అంబరాన్నంటేలా టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారులందరూ తమ పద్దతి మార్చుకుని పనిచేయాలన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి పాలనలో రౌడీయిజం చేసి ఎంపిటిసిలను, సర్పంచ్‌లను, ఎంపిపిలను చేసుకున్నారని దుయ్యబట్టారు. ఇక వైసిపి నేతల అరాచకాలు చెల్లవన్నారు.

## గ్రామాల్లో ఫ్యాక్టరీల ఏర్పాటుకు వ్యాపారవేత్తలు ముందుకు రావాలి





దగదర్తి, అక్టోబరు 6 ప్రభాత వార్త గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. దగదర్తి మండలంలోని ఊచగుంటపాలెం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకట నారాయణరెడ్డి కుమారులు పృధ్వీ తదితరులు ఏర్పాటు చేసిన మారుతి ఆగ్రో ప్రొడక్ట్స్ మిల్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రారంభించారు. ఎంపి వేమిరెడ్డికి నారాయణరెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం జ్యోతిప్రజల్వన చేశారు. ప్లాంట్‌ను పరిశీలించిన ఎంపి వేమిరెడ్డి ఆ ప్లాంట్ విశేషాలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారవేత్తలు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పించాలని తెలిపారు. గతంలో వింజమూరు జెడ్పీటీసీగా నారాయణరెడ్డి ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. ఆయన తన తమ్ముడు నాగిరెడ్డి మృతి చెందితే పులిచర్ల నాగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఉదయగిరి మెట్ట ప్రాంతంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 5 వేల మందికి హైపటైటీస్-బి వ్యాక్సిన్‌ను అందించడంతో పాటు దాదాపు 2 వేల 400 మందికి కంటి ఆపరేషన్లు చేయించారన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా వివిధ హోదాల్లో ఉత్తమ సేవలు అందిస్తూ స్వయం కృషితో ఎదిగి సామాజిక సేవ, రాజకీయ రంగాలలో రాణిస్తున్న పులిచర్ల నారాయణరెడ్డి గ్రామీణ యువతకు మార్గదర్శకులని ఎంపి అభినందించారు. అలాగే యువత వ్యాపారం విషయంలో అన్ని విధాల ఆలోచించాలని సూచించారు. ఇటీవల వరదల సమయంలో సియంఆర్‌ఎఫ్‌కు కోటి రూపాయలు అందించామన్నారు. వేలాది మంది స్పందించి విరాళాలు ఇచ్చారన్నారు. దాదాపు 600 కోట్లు సియంఆర్‌ఎఫ్‌కు రావడం చాలా గొప్ప విషయమన్నారు. మిల్ ఏర్పాటు చేసిన నారాయణరెడ్డికి, వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మరింత ఎదగాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు.

## అంకమ్మతల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం, పల్లకిసేవ



కందుకూరు, అక్టోబర్ 6, ప్రభాత వార్త కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మ వారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గో రోజు ఆదివారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మ వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి అమ్మవారి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు. ఉభయ దాతలు దొంతి నరేంద్ర ధర్మపత్ని శివపార్వతి, జిడ్డు జయకృష్ణ ధర్మపత్ని శ్రీలత, చీదెళ్ళ కృష్ణ, ధర్మపత్ని పద్మశీల, నాగినేని కోటేశ్వరరావు ధర్మపత్ని రేవతి, దారం మాల్యాద్రి ధర్మపత్ని గంగమ్మ, అనుమాలశెట్టి శ్రీకాంత్ ధర్మపత్ని సుధారాణి, అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళవాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజనాట్య మండలి వారిచే కోలాటం, పడమటి బలిజపాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

## దగదర్తి గ్రామంలో వడ్డి ఒబెన్న వర్ధంతి



**దగదర్తి, అక్టోబరు 6 ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలో వడ్డి ఒబెన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు రమణయ్య, శివ, వెంకటేశ్వర్లు, కామాక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చింతాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చేజర్ల అక్టోబర్ 6 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని యనమదల గ్రామంలో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీచింతాలమ్మ అమ్మకి దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూలతో అలంకరించి పసుపు ,కుంకుమతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా మూడోరోజు చింతాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా మళ్ళినేని వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు. ఉదయం అమ్మవారికి పొంగళ్ళు పొంగించి నైవేద్యాన్ని సమర్పించారు. నూతన వస్త్రాలను అమ్మవారికి పెట్టడం ఆనవాయితీజ ఆలయపూజారి వెంకటేశ్వర్లును ఆచారి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. సాయింత్రం గ్రామస్తులందరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీ సరస్వతీదేవి రూపంలో బద్రకాళీ అమ్మవారు



**కలిగిరి,అక్టోబర్6, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో దశరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మండలంలోని తెల్లపాడులో శరన్నవ రాత్రులు వేడుకల్లో బాగంగా గ్రామంలో వెలసిన శ్రీ బద్రకాళీ అమ్మవారు వివిధరూపాల్లో బక్తులకు దర్శన మిస్తున్నారు .నాల్గవ రోజైన ఆదివారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవిరూపంలో బక్తులకు దర్శన మిచ్చారు.చదువుల తల్లిసరస్వతీ దేవికావడంతో విధ్యార్దులు, బక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అమ్మవారికి ఉదయంనుండి ప్ర్యేక కుంకమార్చన,ప్రత్యేక పూజలు తీర్ద ప్రసాదాలు అందజేయడం జరిగింద నిగ్రామ పెద్దలసహకారంతో దశరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త జూపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అదేవిదంగా కలిగిరిలోని శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో దశరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సుద్దల శ్రీనివాసులు తెలిపారు.శ్రీ పర్వత వర్ధినీ దేవి నాల్గవరోజు అమ్మవారు శ్రీసరస్వతీ దేవి అవతారంలో బక్తులకు దర్శన బాగ్యం కల్పించారు.

# సెంచరీలు దాటుతున్న కూరగాయల ధరలు









**బౌండరీలు దాటుతున్న చికిన్ ధరలు.**

**కూర తినలేని పరిస్తితిలో సామాన్యుని బతుకులు.**

**కలిగిరి, అక్టోబర్06, ప్రభాతవార్త;**కూరగాయల ధరలు కొండెక్కి దిగనంటుండుగా, కోడిమాంసంధరలు కొండలు దాటుతున్నాయి. ఇవి చూసిన సామాన్యుల గెండె గుభేలంటున్నాయి. రోజంతా కష్టపడి మూడుపూటలా ముద్ద నోట్లోకి పోవాలంటే అన్నంలోకి సరియైన కూంలేందే ముద్ద దిగడంలేదు. వంద కాగితంతీసుకొని కొట్టుకెళ్తే ఆపూటకి కూరగాయలు రావడంలేదు. రోజంతా కష్టపడితే వచ్చేది మహా అంటే 500లు అందులో బియ్యం వందరూపాయలు, కూగాయలువంద రూపాయలు, మసాలా వందరూపాయలు. మిగిలంది200లతో కుటుంభం ఎలాసాగాలా అని సామాన్యుడు పడరాని పాట్లు పడుతున్నారు. వారానికి ఒకసారైనా చికిన్ ముక్కతిందామంటే కేజీ రు. 250లు. మసాలాలు వందరూపాయలు. ఇక మిగిలేది ఏందంటూ ఆలోచనలో పడుతున్నారు. ఇక ఉప్పు,పప్పుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవు.నూనెల ధరలు మండిపోతున్నాయి.నాసిరకం బియ్యం, నాణ్యత లేనిసరుకులతో సామాన్యుడు బతుకుబండి ఈడుస్తున్నాడు. విరాల్లోకి వెళ్తే అంగట్లో సరుకులు అమాంతం పెరిగిపోతున్నాయి. నిన్నా మొన్నటివరకు ఒకరకంగా ఉన్న టమోటా ధరలు నేడుచుక్కలు చూపిస్తున్నాయి. కేజి టమోటా మార్కెట్లో రు100నుండి ,120లు పలుకుతుంది.బీనీసుకాయలు కెజి రు. 100లు, దోసకాయలు కెజిరు. 25లు.ఉల్లిపాయలు రు. 60, తెల్లగడ్డలురు.200, ఇలా ఒకటేమిటీ అన్నిధరలో ఆకాశంలో ఉండగా చికిన్ ధరలు పసిడి పెరిగినట్లు పెరుగుతుంది. కెజి చికిన్ స్కిన్‌తోరు. 240లు పలుకుతుండగా, స్కిన్‌లెస్ రు.260లు పలుకుతుంది. డజన్ కోడిగుడ్లు కొనాలంటే రు.75లు పలుకుతున్నాయి. ఇకపామాయిల్ కెజి రు. 130లు దాటేసింది.ఇక ఉప్పులు, పప్పుల ధరలుకొనలేని పరిస్తతిలో ఉన్నాయి. కందిపప్పు కెజి రు. 170లు .బియ్యం ధర కేజి రు. 80లు పలుకుతున్నాయి. చింతపండు కెజి రు200లు. ఈలెక్కన సామాన్యుని బతుకులు అంతులేని దరలువల్లఅగమ్య గోచరంగా తయారైంది.ఇక ఇంటిలో చిన్న జబ్బు వస్తే ఉన్నవి తాకట్టు పెట్టాల్సిన పరిస్తితి ఏర్పడుతుంది. దీనికి తోడు సరుకులు న్యాణ్యతాలంటే అన్నింటిలోనూ బహిరంగ కల్తీలే. ధరల విషయంలో ప్రభుత్వం ఉదాసీనత తో ఉండడంతో ధరలకు రెక్కలు వస్తున్నాయని, ఇప్పటికైనా దరలు అదుపులో పెట్టాలని సామాన్యులు ప్రభుత్వ పెద్దల్ని వేడుకుంటున్నారు.

# కుల గణన చేసి రిజర్వేషన్లు అమలు చేయాలి





**కందుకూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త** దేశ వ్యాప్తంగా కులగణన చేసి తద్వారా రిజర్వేషన్లను అమలు చేయాలని, పీడీఎస్‌యు రాష్ట్ర మాజీఅధ్యక్షులు సీఎస్ సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మాజ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152 ఆవిర్భావదినం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు)భారత కార్మిక సంఘాలసమాఖ్య(ఐఎఫ్‌టీయు) ఆధ్వర్యంలో ఆదివారం నాడు కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పీడీఎస్‌యురాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. సాగర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికి ఇంకా ప్రజల మధ్య ఆర్థికంగా, సామాజికంగా అనేక వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, పేదలు ఒక వైపు ఉంటే, అగ్ర కుల సంపన్న పెట్టుబడిదారులు మరొక వైపు ఉన్నారన్నారు. వీరి మధ్య ఉండే సామాజిక అంతరాలను బహిర్గతం చేయాలంటే కులగణన తప్పక చేయాల్సి ఉందన్నారు. 2023 అక్టోబర్‌లో బీహార్ రాష్ట్రంలో జరిగిన కుల గణన అనేక సామాజిక అంశాలను ఎత్తి చూపిందన్నారు. కుల గణన జరిపి దీని ప్రకారం రిజర్వేషన్ అమలు చేస్తే దేశంలో ఉండే కులాల మధ్య అంతరాల పోతాయని ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కులగణన చేసి రిజర్వేషన్స్న పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాలకొండయ్య, సురేష్, సీపీఎం నాయకులు గౌస్, ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.మోహన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కే.నాంచార్లు, ఏపీటీఎఫ్ నాయకులు హరిబాబు, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పి.కోటేశ్వరరావు, సుధీర్, జనార్ధన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు




**ఇందుకూరుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త** మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా డైట్ కాలేజీ పూర్వపు విద్యార్థులు ప్రస్తుత టీచర్లుగా పని చేస్తున్నటువంటి టి.సుధాకర్ మరియు ఇతర విద్యార్థులు మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులు గంపల మంజుల స్కూల్ విద్యార్థులకు మహాత్మాగాంధీ యొక్క జీవిత విశేషాల గురించి వివరించారు.



# కూటమి ప్రభుత్వ హయాంలోనైనా బిట్రగుంట రైల్వే అభివృద్ధికి పూర్వవైభవం వస్తుందా




**బిట్రగుంట, అక్టోబరు 6 ప్రభాతవార్త** దేశంలోని కూటమి ప్రభుత్వ హయాంలోనైనా బిట్రగుంట రైల్వే అభివృద్ధికి పూర్వవైభవానికి నాంది పలుకుతారా అనే ప్రశ్న సంశయాన్ని కలిగిస్తుంది. దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంటలో వందలాది ఎకరాలు నిరుపయోగంగా, అన్యాక్రాంతమై వున్నాయి. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వుండటం, జిల్లాకు చెందిన హేమాహేమీలు ఎంపిలుగా కొనసాగుతుండటంతో రైల్వేకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తారా లేదా ఈ తరుణంలోనైనా అటువంటి ప్రయత్నాలకు ముందుగు పడుతుందా అని ఈ ప్రాంత వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా కావలి నియోజకవర్గంలో వున్న బిట్రగుంటలో రైల్వే పరంగా ఏదైనా యూనిట్ ఏర్పాటు చేస్తే ఇక్కడ ఎంతోమందికి ఉపాధి కలగడంతో పాటు నిరుపయోగంగా వున్న కోట్లాది రూపాయల రైల్వే భూములు సద్వినియోగంలోకి వచ్చే అవకాశం వుంది. దగదర్తి, అల్లూరు మండలాలలో విరివిగా పరిశ్రమలు ఏర్పడుతూ వుండటం, దగదర్తిలో విమానాశ్రయ ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతుండటంతో ఈ ప్రాంతంలో రైల్వే పరంగా అభివృద్ధి చెందితే కావలి నియోజకవర్గం కనకపట్నం అయ్యే అవకాశం వుంది. ఇప్పటికే బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ పూర్తయి వినియోగంలోకి వస్తుండటంతో సముద్ర మార్గాన మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. జాతీయ రహదారికి ఆనుకుని వున్న దగదర్తి, అల్లూరు మండలంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి వాటి ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇచ్చే అవకాశం వుంది. ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ విజయవాడలో రాష్ట్రానికి చెందిన ఎంపిలు, రాజ్యసభ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లాలో రైల్వే పరంగా అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ బిట్రగుంట పూర్వ వైభవాన్ని కూడా అధికారులతో చర్చించడం జరిగింది. ఇక్కడ వున్న రైల్వే భూములను సద్వినియోగం తెచ్చేందుకు ఏదైనా యూనిట్ ఏర్పాటు చేసే విషయంపై శ్రద్ధ పెట్టాలని జియం దృష్టికి తెచ్చారు. దాంతో పాటు బోగోలులో 144 ఎల్‌సి గేటు స్థానంలో ఫ్లైవర్ బ్రిడ్జి నిర్మాణం, కుమ్మర గేటు వద్ద బాక్స్‌టైప్ బ్రిడ్జి నిర్మాణం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండబిట్రగుంటలో శ్రీ వెంకటేశ్వరపాళెం ఎల్‌సి గేటు స్థానంలో బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి ట్రాఫిక్ కష్టాలను తీర్చాలని విన్నవించారు. అయితే ప్రతి ఏడాది బడ్జెట్‌కు ముందు జనరల్ మేనేజర్ ఆయా రాష్ట్రాలకు చెందిన ఎంపిలు, రాజ్యసభ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్తగా రైల్వే పరంగా ఏఏ అంశాలు ప్రాధాన్యత కల్పించాలి, వేటికి నిధులు కేటాయించాలి, రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్చించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ చర్చల సమయంలో చేసే ప్రతిపాదనలకు బడ్జెట్‌లో కేటాయింపులు జరగకుండా ప్రతిపాదనలు బుట్టదాఖలు చేసేవారు. ఈ సారి జరిగిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వంలో టిడిపి, జనసేన కీలకం కావడంతో జిల్లాకు చెందిన ఎంపిలు, రాజ్యసభ సభ్యులు రైల్వే బడ్జెట్‌లో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న ఆర్‌వోబి నిర్మాణాలకు నిధుల కేటాయింపుకు వత్తిడి తీసుకువస్తే కార్యాచరణకు నోచుకునే అవకాశం వుంది. అయితే ఈ దశలో నేతలు వినతి పత్రాల ద్వారా ప్రతిపాదనలకే పరిమితమవుతారా, ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్రంపై వత్తిడి తెచ్చి ఏదైనా సాధిస్తారా అనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ తరుణంలో ఈ ప్రతిపాదనలు కార్యాచరణలో అమలు కాకపోతే భవిష్యత్‌లో వీటన్నింటికి గ్రహణం పట్టే అవకాశం వుంది. ఈ విషయంలో ఎంపిల కృషితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తే ఆయన కూడా కేంద్రంపై వత్తిడి తెస్తే ఈ పనులన్ని పూర్తయ్యే అవకాశం వుంది. ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తారా లేదా అన్నది వేచిచూడాల్సిందే.

# ఘనంగా సత్యానంద మహర్షి 28వ ఆరాధన



**కోవూరు, అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని సత్యానంద ఆశ్రమంలో ఆదివారం సత్యానంద మహర్షి 28వ ఆరాధన కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీహరి తీర్థస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా హోమ కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో వెలసి ఉన్న మహదేవునికి మహన్యాసకపూర్వక రుద్రాభిషేక పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆశ్రమంలో ఏర్పాటు చేసిన శ్రీ సత్యానంద మహర్షి విగ్రహానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీహరి తీర్థస్వామి మాట్లాడుతూ ఈ ఆశ్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సత్యానంద మహర్షి తీర్చిదిద్దారన్నారు. ఆ మహనీయుని సేవ చేసుకునే అవకాశం లభించిన వారు ఎంతో ధన్యులన్నారు. అటువంటి మహనీయుని ఆరాధన కార్యక్రమాలను ఇంత ఘనంగా నిర్వహించిన భక్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పండితులు సీహెచ్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి నాగేశ్వరరావు, పురుషోత్తమ్ ఆచారి, భక్తులు ఉన్నారు.

## ఐఏయస్‌లకు ఆదర్శప్రాయుడు యస్ఆర్.శంకరన్



కావలి రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త భారతదేశంలో ఐఏయస్‌లకు ఆదర్శప్రాయుడుగా, పరిపాలనదక్షుడిగా పనిచేసిన ఐఏయస్ అధికారి స్వర్గీయ యస్ఆర్.శంకరన్ పలువురు ఐఏయస్‌లకు ఆదర్శప్రాయుడని లోక్‌సత్తా ఉద్యమసంస్థ రాష్ట్ర కమిటి సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేదలైన గిరిజనులు, షెడ్యూల్ కులాలు, కష్టజీవులు, పీడిత ప్రజలపక్షాన సంక్షేమ పథకాలను అందించిన గొప్ప పరిపాలనదక్షుడు, ప్రజాస్వామికవాది, నిరాడంబరుడు, నిజాయితీపరుడు యస్ఆర్.శంకరన్ అని తెలియచేశారు. ఐఏయస్ అధికారులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశాన్ని ప్రగతిబాటలో తీసుకుపోవడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఆయన మద్రాసులో జన్మించి ఆంధ్రప్రదేశ్‌లో సాంఘికసంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరిగా పనిచేసి త్రిపుర రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరిగా పనిచేసి ప్రజలయొక్క మన్ననలు పొందిన గొప్ప అధికారి అని తెలియచేశారు. ఆయన అవినీతికి తావులేకుండా స్వచ్ఛమైన పరిపాలన అందించిన మహనుభావుడు దివంగత యస్ఆర్.శంకరన్ అని తెలియచేశారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా అధికారులు వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయి




**బిట్రగుంట, అక్టోబరు 6 ప్రభాతవార్త** ర్యాగింగ్‌కు విద్యార్థిని, విద్యార్థులు పాల్పడితే చట్టాల పరంగా శిక్షలు కఠినంగా వుంటాయని బిట్రగుంట ఎస్ఐ భోజ్యా హెచ్చరించారు. బోగోలు మండలంలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ విద్యార్థులకు ర్యాగింగ్‌పై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మిస్‌బిహేవియర్‌కు పాల్పడితే ఐపిసి సెక్షన్ల కింద శిక్షలు కఠినంగా వుంటాయని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో వారి జీవితాలు సర్వనాశమవుతాయన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విద్యాభ్యాసంపైనే దృష్టి పెట్టాలని తద్వారా తల్లిదండ్రులు ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎస్.రెడ్డి, ఎవో ఆర్వి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తకిరణ్‌కుమార్, వివిధ విభాగాలధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొమ్మల కొలువు మన తెలుగు సంస్కృతి



బుచ్చి అక్టోబర్ 6 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ ఇంట్లో అనేక సంవత్సరాలనుండి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బొమ్మలు కొలువు ఏర్పాటు చేస్తారు. ఈ సంవత్సరం కూడా బొమ్మలు కొలువును ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువులో మన సంస్కృతిని ఉట్టిపడేలా రకరకాల బొమ్మలు ఏర్పాటు చేశారు. గడిచిపోయిన తరాల గుర్తులు నేటి తరాలకు తెలియజేస్తు ఈకొలువులో ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల మహిళలను పిలిచి వాయినం ఇచ్చి వారి ఆశీర్వాదం పొందుతారు. ఎక్కువగా ఆడపిల్లలు ఉన్న ఇండ్లలో ఈబొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. బొమ్మలు పెట్టే మెట్లు బేస్ సంఖ్యలోనే పెట్టారు. ఎంతో కోలహలంగా ఏర్పాటుచేసిన ఈ బొమ్మల కొలువును పలువురు మహిళలు సందర్శించారు.

## కావలి విష్ణాలయంలో ధైర్యలక్ష్మి అలంకారం



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** కావలి విష్ణాలయం ఆవరణలో వేంచేసి వున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ధైర్యలక్ష్మి అలంకారాన్ని ఆలయ అనువంశిక అర్చకులు నారాయణం రామాచార్యులు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయంలో విశేష అర్చనలు నిర్వహించారు. భక్తులు ధైర్యలక్ష్మి అలంకారాన్ని దర్శించుకుని తరించారు.

## లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో రాపూరమ్మ తల్లి



**రాపూరు, అక్టోబరు6ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలోబాగంగా అమ్మవారికి నాల్గవ రోజైన ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సాయంత్రం అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా అలంకారం నిర్వహించి శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో వున్న రాపూరమ్మ తల్లినిదర్శించుకోని పూజలు నిర్వహించార ు.రాత్రి 9 గంటలకు అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా రాపూరు లక్ష్మీపురంకి చెందిన కోటి నాయుడు, కాపువీదికి చెందిన వెలుగోటి బాలకృష్ణా రెడ్డిలు వ్యవహరించారు.

## శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి



**రాపూరు, అక్టోబరు6ప్రభాతవార్త** అర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి శ్రీ అన్న పూర్ణా దేవి గా భక్తులకుదర్శనం ఇచ్చింది. రాపూరు లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలోబాగంగా నాల్గవ రోజైన ఆదివారం అమ్మవారికి శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నిత్య కొలువు అనంతరం, సహస్ర నామార్చన, కుంకుమార్చన, మహా నివేధన సమర్పణ చేశారు. సాయంత్రం అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా తీర్చిదిద్ది అమ్మవారికి శ్రీ అన్నపూర్ణా దేవిఅలంకారం నిర్వహించారు. వాసవీ మహిళా మండలి వారిచే లలితా సహస్ర నామ పారాయణం, భజనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో అంకాళ పరమేశ్వరీ



వేపినాపి(రాపూరు), అక్టోబరు6ప్రభాతవార్త భక్తుల కోంగు బంగారంగా వీరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళమ్మ తల్లికి నిర్వహిస్తున్న 14 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఆదివారం అమ్మవారికి శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంనిర్వహించారు. ఉదయం అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు, పూలాంగి సేవ నిర్వహించారు. పలు రకాలైన పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి అమ్మవారికి శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని అన్నపూర్ణా దేవి గా వున్న అమ్మవారిని దర్శించుకోనిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పర్యవేక్షకులు వరదబండి వెంకట సుబ్బారెడ్డి, రావు శ్రీనివాసరావు, ఆలయ అర్చక స్వామి బి.రాజమోహన్ స్వామి, పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## పుల్లా నాగరాజు జ్ఞాపకార్ధం మిత్రుల రక్తదానం




**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందిన మిత్రుడు పుల్లా నాగరాజు జ్ఞాపకార్థంగా ఆయన జయంతిని పురస్కరించుకుని ఆదివారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో అతని మిత్ర బృందం 27 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పుల్లా నాగరాజు తండ్రి పుల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనే తమ కుమారుడు నాగరాజు నాలుగు సంవత్సరాల క్రితం పుట్టిన రోజుకు కొద్ది రోజుల ముందు ఒక రోడ్డు ప్రమాదంలో మరణించాడన్నారు. అతని జ్ఞాపకార్ధంగా కుటుంబ సభ్యులు, మిత్రులు ప్రతి పుట్టిన రోజున నాడు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఇది వరుసగా 5వ రక్తదాన శిబిరమన్నారు. ఇకపై కూడా ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత నాగరాజు మిత్రులు పి.బాలాజి, జి.సాయి, బి.శశి, పి.భావన, వై.వెంకటేశ్వర్లు, వి.నాగేంద్ర, పి.తిరుమలరావు, పి.సురేంద్ర తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

## ఉపాధి పనులు ఎక్కడ?



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 6, ప్రభాతవార్త** కేంద్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జాతీయ మహాత్మ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలు జీవన ఉపాధి పొందాలని ప్రవేశపెట్టింది. కొడవలూరు మండలంలో కూలీలకు ఉపాధి పని కల్పించకపోవడంతో పంట కాలవలు గుర్రపుడెక్కతో నిండిపోయాయి. రైతులు మొదటి పంటకు పొలాలు సిద్ధం చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయిల ఎన్ఆర్‌జిఎస్ పథకం ద్వారా విడుదల చేస్తుంటే ఎందుకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియాలి ఎక్కడ చూసినా రైతు పంట కాలువలు పూడికతో నిండిపోయి ఉన్నాయి. మండల అధికారులు స్పందించి రైతు సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటీ పరిధిలోని స్టోన్‌హౌస్ పేట, సత్యనారాయణపురం, జాకీర్ హుస్సేన్ ప్రాంతానికి చెందిన బుక్కాపల్లి శ్రీనివాసులు కుమారుడు బుక్కాపల్లి వెంకటేశ్వర్లు గారికి సంబంధించి ఒరిజినల్ పాస్ పోర్ట్ నెం. S2661619 తేది20-09-2024న సత్యనారాయణపురం ప్రాంతంలో ఇల్లు మారుతున్న క్రమంలో పోయినది. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెం.కు తెలియజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.
బుక్కాపల్లి వెంకటేశ్వర్లు, సెల్ నెం. 99596 08999

## వరద బాధితుల్ని పెద్దఎత్తున ఆదుకున్న రెడ్‌క్రాస్

### కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకాకపు రవిప్రకాష్



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** గత నెల విజయవాడలో సంభవించిన వరదలకు బాధి తుల్ని రెడ్‌క్రాస్ భారీ స్థాయిలో ఆదుకుందని కావలి రెడ్‌క్రాస్ చైర్మన్, రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు డాకాకపు రవిప్రకాష్ తెలిపారు. ఆదివారం రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో వస్తు సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. 1100 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల విలువైన వంట పాత్రలు, దోమతెరలు, దుప్పట్లతో కూడిన రిలీఫ్ కిట్లను అందజేశామన్నారు. కావలి రెడ్‌క్రాస్ నుండి కూడా లక్షా 15 వేల రూపాయల విలువైన మందులను కూడా వరద బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించామన్నారు. దాదాపు కోటి రూపాయల విలువైన వస్తు సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. త్వరలో నెల్లూరు జిల్లా నుండి మరో వెయ్యి మందికి రిలీఫ్ కిట్లను పంపిణీ చేస్తామని తెలిపారు.

## లక్ష్మీదేవి రూరంలో అంకమ్మ



**విడవలూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త** విజయదశమి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు అంకమ్మ తల్లికి విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు పూలంగిసేవ కార్యక్రమాలు చేయడంతో అంకమ్మ తల్లి భక్తులకు లక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చారు. దీంతో భక్తులు ఆలయమును చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారిని పల్లకిలో వైభవంగా అలంకరించారు. అనంతరం భక్త మండలి భజన వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఉభయకర్తలుగా నాసిన రాజశేఖర్, సుమలత, కోసూరు రవి, శ్రీలత, కోమిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మల్లీశ్వరి, రామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సునీతమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొర్నాగిరి పాల్గొన్నారు.

## నిరుపయోగంగా చెత్త బండ్లు



**విడవలూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త** సచివాలయంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర పథకం ద్వారా చెత్త బండ్లు ప్రతి పంచాయితీకి అందజేశారు. అయితే చెత్త బండ్లును పంచాయితీ అధికారులు పట్టించుకోకపోవడంతో మూలనపడి శిథిలంగా చేరుకున్నాయి. అధికారులు చొరవ చూపి చెత్త బండ్లును వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అన్నపూర్ణ దేవికి దశమి వేడుకలు



**విడవలూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త** మండల కేంద్రం మహాలక్ష్మమ్మ సెంటర్లో విజయదశమి సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి 4వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజలు, పూల అలంకరణ చేయడంతో అన్న పూర్ణరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా మన్మధరావుపేట, పటేల్ నగర్ గ్రామస్తులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విజయదశమి ఉత్సవ కమిటీ, అర్చకులు శ్రీనివాస్ శర్మ, చిట్టెటి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేని కలిసిన టిడిపి నేతలు



**విడవలూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త** కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి నియోజకవర్గ టిడిపి నేతలు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాదులోని పోలంరెడ్డి నివాసంకు చేరుకుని జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. భగవంతుని ఆశీర్వాదంతో ఇలాంటి జన్మదినాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెముకుల కృష్ణ చైతన్య, వీరేంద్ర చౌదరి, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ బాల రవి తిరుపతి పాల్గొన్నారు.

## పంటల రక్షణకు సహాయకారిగా గోద్రెజ్ హెల్ప్‌లైన్

**నెల్లూరు, అక్టోబరు6 ప్రభాతవార్త-విద్య** దేశంలోని రైతులు వేసే పంటలకు సంబందిచి ఏదైనా సలహాలు, సూచనలను వేగవంతంగా అందించేందుక తమ సంస్థ ఫోన్‌కాల్‌ద్వారా నిపుణుల సూచలను తెలిపేందుకు బహుబాషా వ్యవసాయ సహాయాల హెల ప్లైన్‌లను ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందని గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఎండి బలరామ్ సింగ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక పిఎంఆర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశవ్యాప్తంగా హిందీ, మరాఠీ, కన్నడ, తెలుగు, తమిళం, బెంగాలీ, పంజాబీ, ఇంగ్లీషు, వంటి ఎనిమిది ప్రాంతీయ బాషల్లో ఈ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటేలా చర్యలుతీసుకోవటం జరిగిందన్నారు. మంచి దిగుబడి కోసం సరైన సమయంలో సరైన పరిష్కారాల లభ్యత, వినియోగం తప్పనిసరి అయినందున , వాస్తవ సమచంలో వక్తిగతీకరించిన పరిష్కారాలను అందించటం ద్వారా రైతులు ,వ్యవసాయ నిపుణుల మద్య అంతరాన్ని తగ్గించటంలో గోద్రెజ సహాయకారిగా ఉంటుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్దితులు, చీడ పీడల బెడద, రైతులను ఆందోళనకు గురిచేస్తుందని, ఇటువంటి నిరంతరంగా పరిస్దితుల మద్య, రైతులు తాజా పంట రక్షణ పరిష్కారాలను వారు ఇష్టపడే బాషల్లో అందించేందుకు తమ సంస్థ తోప్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

